శనివారం
07 -02- 2026
విజయనగరం : ప్రచురణ
సంపుటి : 02 సంచిక : 324
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari,Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)



న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త


అతి తక్కువ ధరలకే బ్లాక్ అండ్ వైట్, మల్టీకలర్ దినపత్రికలు, వార పత్రికలు, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు ప్రింటింగ్ చేయబడును
ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక ప్రింటింగ్ యూనిట్
Cell : 93470 64455


## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 69 మంది దుర్మరణం



పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది.

షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన

ఈ పేలుడులో 69మంది మరణించగా,

169 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది.

ఇస్లామాబాద్: పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు 69మంది మరణించగా.. 169 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున మిగతా..2లో

## కేసీఆర్ ను జాతిపిత అంటే ఒప్పుకోను



జాతిపిత అనే బిరుదు ఎవరికి వారు పెట్టుకునేది కాదన్న కోదండరామ్

ఉద్యమకారులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శ

తెలంగాణ అస్థిత్వాన్ని వ్యక్తిగత లబ్ధికి వాడుకోవడం దారుణమని వ్యాఖ్య

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను తెలంగాణ జాతిపిత అంటే తాను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోనని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. జాతిపిత అనే బిరుదు ఎవరికి వారు పెట్టుకునేది కాదని... అది ప్రజలు ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ అస్థిత్వాన్ని వ్యక్తిగత లబ్ధికి వాడుకోవడం దారుణమని అన్నారు. మరోవైపు, ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన జయశంకర్ నిజమైన జాతిపిత అని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియా దేవత అని కొనియాడారు. కేసీఆర్ ఎవరికి జాతిపిత అని ప్రశ్నించారు. మిగతా..2లో

## మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది




- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు
- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య
- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ

## ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

### బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు

- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ




గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు.

అమరావతి : వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో

## జగన్ పర్యటనలో విషాదం

### ఇబ్రహీంపట్నంలో ఇద్దరు మృతి

జోగి రమేష్ ఇంటి సమీపంలో పల్స్ పడిపోయి మృతి చెందిన వైఎస్సార్సీపీ నేత రాంబాబు

బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేడ్‌ను ఢీకొని మరో యువకుడు మృతి




## గర్భం ఉంచాలా తుంచాలా అనేది మహిళల ఇష్టం




- మైనర్ లను అస్సలు బలవంతం చేయలేం
- గర్భాన్ని అలానే కొనసాగించమని మహిళలను బలవంతం చేయలేం
- మైనర్ 30 రోజుల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు

ఢిల్లి : గర్భాన్ని ఉంచుకోవాలా లేదా తొలగించుకోవాలా అనే దానిపై మహిళలను, మరీ ముఖ్యంగా మైనర్ లను బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 17 ఏళ్ల బాలికకు ఉన్న 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించాలని

## మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి' మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్

### ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ

- మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నినాదాలు
- కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ




ఢిల్లి : రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్ , అమెరికా డీల్ ను ట్రాప్ డీల్ గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు.

## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

### రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!

- టీవీకే చీఫ్ పిటిషన్ కొట్టివేత- ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం
- 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు- రూ.15 కోట్ల ఆదాయాన్ని దాచారని అభియోగం




ఢిల్లి: ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ.1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది. ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి

## కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే




- వారిద్దరినీ కిషన్ రెడ్డి కాపాడుతున్నారని విమర్శలు
- కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారిపోయారని ఎద్దేవా
- అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్ స్మార్ట్ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్న

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎప్పుడు అరెస్టు చేస్తారని తాను బీజేపీని ప్రశ్నిస్తున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారిద్దరినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని

## సినీ రంగ అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇస్తుంటారన్న ఉప ముఖ్యమంత్రి

- సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు
- టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుందని హామీ
- గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు బాధ్యతాయుతంగా తీసుకున్నారని వ్యాఖ్య



హైదరాబాద్: చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని అన్నారు. ఈ మేరకు బ్లూప్రింట్ సిద్ధం చేశామని తెలిపారు. సినిమా రంగం ద్వారా మిగతా..2లో

## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం




- కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' తరహా పథకం తెస్తున్నామన్న సీతక్క
- సర్వే చేయించి పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామన్న మంత్రి
- ప్రతి పేద కుటుంబానికి సాయం అందిస్తామని వెల్లడి

మొదటి పేజి తరువాయి

## మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది

అమరావతి : ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

## సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు

సామాజిక సందేశాలు ఇవ్వడంతో పాటు వాణిజ్య పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. చిత్ర పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పరిశ్రమకు ఎలాంటి అవసరం వచ్చినా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేకంగా చెప్పమన్నారని తెలిపారు. వారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున వారి తరపున చెబుతున్నానని అన్నారు. గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు ఓ బాధ్యతగా స్వీకరించారని అన్నారు.

## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం

హైదరాబాద్: తెలంగాణ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' మోడల్ ను అనుసరించి ఈ పథకానికి రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. కేరళలో ఒక సర్వే నిర్వహించారని... దాని ద్వారా 65 వేల మంది పేదలను గుర్తించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని సీతక్క తెలిపారు. అదే తరహాలో తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సర్వే చేయించి, పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి తగిన సాయం అందిస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడినా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే

ఆరోపించారు. కిషన్ రెడ్డి ఇక్కడ కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ జిల్లా బర్దీపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎంపీగా ధర్మపురి అరవింద్‌ను రెండుసార్లు గెలిపించినా నిజామాబాద్ ప్రాంతానికి బీజేపీ చేసిందేమీ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారని కానీ నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదని విమర్శించారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శమని అన్నారు. నిజామాబాద్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. తనకు కులం, మతం లేదని, అందరివాడినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లా గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నిజామాబాద్ మురికికూపంగా మారిందని విమర్శించారు. మోదీ దగ్గర ధర్మపురి అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 69 మంది దుర్మరణం

భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రార్థనల అనంతరం ఈ ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.

## కేసీఆర్ ను జాతిపిత అంటే ఒప్పుకోను

వేరే వాళ్ల ఫోన్లు దొంగచాటుగా వినేవాళ్లు జాతిపితలా అని ప్రశ్నించారు. రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందిస్తూ... జాతిపిత అంటే ఏమిటో రేవంత్ కు తెలుసా అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ చరిత్ర కేసీఆర్ దని చెప్పారు. తెలంగాణ కోసం ఎప్పుడైనా కొట్లాడిన చరిత్ర రేవంత్ కు ఉందా అని ఎద్దేవా చేశారు.

## ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని మహిళను ఒత్తిడి చేయలేం



అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది. మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదిలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ.. మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# జగన్ పర్యటనలో విషాదం - ఇబ్రహీంపట్నంలో ఇద్దరు మృతి

మొదటి పేజి తరువాయి

అమరావతి : వైఎస్సార్సీపీ అధినేత జగన్ ఇబ్రహీంపట్నం పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకుంది. పర్యటన నేపథ్యంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. జోగి రమేష్ ఇంటి సమీపంలో వైఎస్సార్సీపీ నాయకుడు డి. రాంబాబు మృతి చెందాడు. జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన దృష్ట్యా జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న రాంబాబు ఇంటి సమీపంలోనే పల్స్ పడిపోయి కుప్పకూలాడు. సమీప ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఇబ్రహీంపట్నంలోని చిల్లకల్లు వైఎస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడిగా డి. రాంబాబు ఉన్నారు. అలాగే జగన్ ఇబ్రహీంపట్నం పర్యటనలో మరొకరు మృతి చెందారు. జగన్ పర్యటన నేపథ్యంలో బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేడును ఢీకొని భార్గవ్ అనే యువకుడు మృతి చెందాడు. భార్గవ్ ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన వారిగా గుర్తించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎక్కడ పర్యటించినా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. తాజాగా జగన్ ఎన్టీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా వైఎస్సార్సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మాజీ మంత్రి జోగి రమేష్ ను పరామర్శించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ రానున్న నేపథ్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని హల్‌చల్ చేశారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద బైక్‌లతో స్టంట్‌లు చేశారు. పోలీసులు హెచ్చరిస్తున్నా వైఎస్సార్సీపీ కార్యకర్తలు పట్టించుకోలేదు. విన్యాసాలు చేస్తూ రెచ్చగొట్టే నినాదాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా కొందరు చేతిని కోసుకుని జగన్ ఫొటోకి రక్తంతో తిలకం దిద్దారు. జోగి రమేష్ సహా పలువురు వైఎస్సార్సీపీ నేతలు అక్కడే ఉన్నా వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు. అటువైపుగా వెళ్తున్న సామాన్య ప్రజలు ఈ దృశ్యాలను చూసి ఆందోళనకు గురయ్యారు. వైఎస్సార్సీపీ శ్రేణులు ఎక్కడికక్కడా గుమిగూడడంతో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుకు అడ్డంగా వచ్చి నినాదాలు : జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన నేపథ్యంలో విజయవాడ హైదరాబాద్ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ తో పాటు, పశ్చిమ బైపాస్ వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తలు వాహనాలని నిలవరించారు. రోడ్డుకు అడ్డంగా వచ్చి నినాదాలు చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో పోలీసులు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయవాడ – హైదరాబాద్ రహదారిపై ట్రాఫిక్ ని పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు. జోగి రమేష్ నివాసానికి వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా చేరుకున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వైఎస్సార్సీపీ అధినేత జగన్ వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు గొల్లపూడి నుంచి ఇబ్రహీంపట్నం వరకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని, ట్రిపుల్ రైడ్ చేస్తున్న వాహనాలను పోలీసులు ఆపుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు వైఎస్సార్సీపీ నేత నల్లగట్ల స్వామిదాసు కారును ఆపి పరిశీలించారు. తో నరకం చూసిన ప్రజలు : రెండు రోజుల క్రితం జగన్ అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించడానికి భారీ వాహనశ్రేణితో గుంటూరు వెళ్లడంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు నరకం చవిచూశారు. ఈ దృష్ట్యా విజయవాడ పోలీసులు అప్రమత్తమయ్యారు. జోగి రమేష్ ఇంటికి నగరం గుండా కాకుండా బైపాస్ నుంచి వెళ్లాలని జగన్‌కు విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు నోటీసు జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీ మీదుగా నగరంలోకి ప్రవేశించి, జోగి రమేష్ ఇంటికి వెళ్లేలా మార్గాన్ని వైఎస్సార్సీపీ ఖరారు చేసింది. ఈ మార్గంలోకి భారీ కాన్వాయ్‌తో వస్తే ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ప్రత్యామ్నాయంగా బైపాస్ నుంచి గొల్లపూడి, నల్లకుంట మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని నోటీసులో సీపీ సూచించారు. రెండు రోజుల క్రితం జగన్ గుంటూరు పర్యటనలో నిబంధనల ఉల్లంఘనపై 5 కేసులు నమోదయ్యాయి. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో వైఎస్సార్సీపీ నేత దొంతిరెడ్డి వేమారెడ్డిపై, పెదకాకాని ఠాణాలో నూనె ఉమామహేశ్వరరెడ్డిపై కేసులు పెట్టారు. నగరపాలెం స్టేషన్‌లో నూరి ఫాతిమాపై, నల్లపాడు ఠాణాలో బలసాని

# ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

మొదటి పేజి తరువాయి

సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే యనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు- రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!

మొదటి పేజి తరువాయి

కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.

### రూ.1.50 కోట్ల పెనాల్టీ

సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

### వాదనలు ఏంటి

విజయ్, ఐటీ శాఖ తరపున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30 లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్ల ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరపున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.

### న్యాయమూర్తి తీర్పు ఇదే

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.



### విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి

పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.

# గర్భం ఉంచాలా తుంచాలా అనేది మహిళల ఇష్టం

మొదటి పేజి తరువాయి

ఆదేశిస్తూ, శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. గర్భాన్ని తొలగించుకోవాలని కోరుకుంటున్న ఓ మైనర్ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై తీర్పునిస్తూ, సదరు బాలిక పొరుగింటి అబ్బాయితో పెట్టుకున్న సంబంధం వల్ల గర్భవతి అయ్యిందని, ఆమె ఇప్పుడు తన గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవాలని కోరుకుంటోందని ధర్మాసనం పేర్కొంది. అందుకే ఆ మైనర్ బాలిక గర్భాన్ని వైద్యపరంగా తొలగించాలని, అందుకు అవసరమైన అన్ని వైద్యపరమైన జాగ్రత్తలు పాటించాలని ముంబయిలోని జేజే ఆసుపత్రిని సుప్రీంకోర్టు ఆదేశించింది. "గర్భాన్ని కొనసాగించే మైనర్ బాలిక హక్కును న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. వాస్తవానికి ఈ గర్భం చట్టవిరుద్ధమైనది. ఎందుకంటే ఆమె ఓ మైనర్ . ఒక సంబంధం వల్ల దురదృష్టకర పరిస్థితుల్లో ఆమె గర్భాన్ని దాల్చింది. అయితే ఆ సంబంధం ఇష్టపూర్వకమైనదా లేదా ఆమెపై లైంగిక దాడి జరిగిందా అనేది ఇక్కడ సమస్య కాదు. ఆ మైనర్ బాలిక బిడ్డను కనడానికి ఇష్టపడడం లేదు. వైద్యులు మాత్రం పూర్తి



గడువు తర్వాత ప్రసవం అయితే, తల్లికి, బిడ్డకు ప్రాణాపాయం లేదని చెప్పింది. కానీ తల్లి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటే, ఆమె బిడ్డకు జన్మనివ్వాలా వద్దా అనే స్వేచ్ఛకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. ఏ మహిళనూ, మరీ ముఖ్యంగా మైనర్ బాలికను, ఆమె ఇష్టం లేకుండా గర్భాన్ని పూర్తి చేయమని న్యాయస్థానం బలవంతం చేయలేదు."

– సుప్రీం కోర్టు

ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ నాగరత్న నైతికత మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టులు ఇటువంటి నైతిక, చట్టపరమైన క్లిష్ట ప్రశ్నలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. "మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) చట్టం, 1971 ప్రకారం, నిర్దేశించి దాని కంటే ఎక్కువ కాలం తర్వాత గర్భస్రావం చేయడానికి వైద్యులు నిరాకరిస్తారు. కానీ న్యాయస్థానం వైద్యపరమైన గర్భస్రావం విషయంలో జోక్యం చేసుకోకపోతే, ప్రజలు నకిలీ వైద్యుల వద్దకు, చట్టవిరుద్ధ వైద్య సంస్థల వద్దకు వెళ్తారు. అది వారికి సురక్షితం కాదు. ఈ కేసులో గర్భాన్ని కొనసాగించడానికి మైనర్ చాలా స్పష్టంగా ఇష్టపడడం లేదు. ఇదే నిర్ణయాత్మకమైన అంశం. దీనిపై తీర్పు ఇవ్వడం మాకు కూడా కష్టమే. కానీ వేరే మార్గం లేదు. మేము ఆ బిడ్డకు జన్మనివ్వమని బలవంతం చేయాలా ఎందుకంటే పుట్టబోయే బిడ్డ కూడా అంతిమంగా ఓ ప్రాణమే. అయితే ఇక్కడ మరొక ప్రశ్న ఉంది. ఆమె 24 వారాలకే గర్భాన్ని తొలగించుకోగలిగితే, 30 వారాలకు ఎందుకు చేసుకోకూడదు పైగా సదరు మైనర్ బాలికకు ప్రసవించడం ఇష్టం లేదు" అని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది, 'వైద్య నివేదికల ప్రకారం, ఈ రోజు బిడ్డ పుట్టడానికి అనుమతించినా, బిడ్డ ప్రాణాలతో ఉంటుంది. తల్లి కనుక బిడ్డను ఉంచుకోవడానికి ఇష్టపడకపోతే, ఆ బిడ్డను అనాథాశ్రమానికి అప్పగించవచ్చని గతంలో హైకోర్టు అభిప్రాయపడింది' అని సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపారు. వాదనలు విన్న సుప్రీం కోర్టు, ప్రస్తుతానికి ఆసుపత్రి సౌకర్యార్థం తీర్పులోని ప్రధాన భాగాన్ని విడుదల చేస్తామని, పూర్తి వివరాలతో కూడిన ఆర్డర్ త్వరలో వస్తుందని తెలిపింది.

# మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి'- మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో



పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు. "నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

### ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే!

అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమేశ్ ఆరోపించారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతుల్లో కొనసాగించాలి

ప్రజాస్వామ్యం/ పాచిపెంట/ మన్యం జిల్లా. .ఫిబ్రవరి6: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాతుపద్ధతుల్లో కొనసాగాలించాలని 200 రోజులు పనులు కల్పించాలని కేరళ తరహాలో గిట్టుబాటు కూలి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో కార్యాలయం పాచిపెంట మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సురు రామారావు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాసరావు, జన్ని రామయ్య రైతు సంఘం నాయకులు దలై సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పడాల అప్పలస్వామి, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఆఫీసు సిబ్బందికి పాచిపెంట మండల కేంద్రంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో వామపక్ష పార్టీలు ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ప్రవేశపెట్టింది అప్పటినుంచి ఇప్పటివరకు ఈ చట్టం పరిధిలో గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలు పనిచేస్తూ లాభాలు పొందారు వలసలు అరికట్టడం జరిగింది అయితే ఈ చట్టాన్ని మార్చే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్ముని పేరును తొలగించి విబిజి రాంజీ అనే కొత్త పేరును తీసుకురావడం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కాబట్టి మహాత్మా గాంధీ పేరుతోనే పాత



పద్ధతిలో ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని కోరుతున్నాం. ఈ సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని సందర్భంగా తెలియజేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# వేప గింజల కషాయం ఘనజీవామృతం తయారీ

ప్రజాస్వామ్యం /పాచిపెంట/ మన్యం జిల్లా.. ఫిబ్రవరి6: విచక్షణ రహితంగా రసాయన ఎరువులు పురుగుమందులు వాడకుండా సాగు ఖర్చులు తగ్గించుకుంటూ పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా నిరంతరం పంటల విశ్లేషణ జరుపుకుంటూ.నాణ్యమైన అధిక దిగుబడులు పొందడంలో రైతును నిష్ణాతునిగా చేయడానికి ఉద్దేశించినదే పొలంబడి అని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు. కోస్ట్ వలస గ్రామంలో నాలుగవ వారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో రైతులకు 5% వేప గింజల కషాయం తయారీ మరియు ఘన జీవామృతం తయారీ ల పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నేరుగా రసాయన పురుగుమందులకు పోకుండా వ్యాప గింజల కషాయం పిచికారి ద్వారా తొలి దశలో పంటపై ఆశించే అనేక పురుగులను గుడ్ల దశ నుంచే నివారించవచ్చని తెలిపారు అలాగే కేవలం రసాయన ఎరువులు పైన మాత్రమే ఆధారపడకుండా ప్రకృతి ఎరువులను రసాయన ఎరువులను




సమ్మిళితం చేస్తూ వినియోగించినట్లయితే ఖర్చు తగ్గి పంట దిగుబడి పెరుగుతుందని అంతేకాకుండా నేల స్వభావం మెరుగుపడుతుందని తెలిపారు5% వేప గింజల కషాయం తయారీ : ఐదు కిలోల బాగా ఎండిన వేప గింజల నుండి పప్పులు తీసి ఒక రోజు నానబెట్టి మెత్తగా రుబ్బి ఒక గుడ్డలో కట్టి దానిని నీటిలో మునిగినట్లు ఒక రోజంతా వేలాడదీసి మరుసటి రోజు గట్టిగా పిసికి ఆ ద్రావణాన్ని 100 లీటర్ల నీటికి కలిపి పంటపై పిచికారి చేసుకుంటే వరి పంటపై వచ్చే ఆకు చుట్టుపురుగు కాండం తొలుచు పురుగు మరియు ఇతర రసం



పీల్చి పురుగుల తొలిదశ పురుగులను గుడ్లను నివారించవచ్చు ఘన జీవామృతం తయారీ : 200 కిలోల ఆవు పేడకు 5లీటర్ల ఆవు మూత్రం 2 కేజీల బెల్లం,2 కేజీల పప్పుల పిండి కొంచెం పుట్ట మట్టి తో బాగా కలిపి ఉండలుగా చేసి నీడలో ఆరబెట్టుకుని ఆరు నెలల వరకు విలువ చేసుకుని ఒక ఎకరానికి వాడుకోవడం ద్వారా పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలను నేల నుండి అందిస్తుంది. అనంతరం గత పొలంబడిలో విజేతగా నిలిచిన రైతు పాపారావుకు టార్చ్ లైట్ బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి**

**సులభరీతిలో రుణాలను మంజూరు చేయాలి**

**యూనిట్ల స్థాపనతో సాధించిన విజయాలపై విజయగాథలు సిద్ధం చేయాలి**

**గ్రామస్థాయిలో ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించాలి**

**మేళాలు నిర్వహించి రుణాలను మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ**

ప్రజాస్వామ్యం /పార్వతీపురం, మన్యం జిల్లా..ఫిబ్రవరి 6 : బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి బ్యాంకర్లకు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ఆర్థిక తోడ్పాటు అందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు. గ్రామస్థాయిలో ఖాతాదారులకు ఆర్థిక లావాదేవీలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని మేనేజర్లను ఆదేశించారు. గ్రామా ల్లో ముచ్చట్లు కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమాన్ని బ్యాంకర్లు వినియోగించు కోవాలని సూచించారు. మహిళలందరూ ఒకే చోట ఉండి ముస్తాబు, కుటుంబ, గ్రామ ముస్తాబు తో పాటు స్త్రీ సంరక్షణ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించుకుంటారని అన్నారు. ఈ వేదికలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో బ్యాంకర్ల పనితీరుపై ఆయన పలు కీలక సూచనలు చేశారు. బ్యాంకు మేనేజర్లు గత పదేళ్లలో మంజూరు చేసిన రుణాలు మరియు యూనిట్లపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రుణాల ద్వారా యూనిట్లు స్థాపించి ఆర్థికంగా ఎదిగిన లబ్ధిదారుల వివరాలను సేకరించి, వారి విజయగాథలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా, మొండి బాకీల వివరాలను ఎక్సెల్ షీట్ నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన రుణాలను సులభంగా అందించేందుకు రానున్న రెండు వారాల్లో భారీ స్థాయిలో రుణ మేళాలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా మంగళ, బుధ, గురు వారాల్లో ఏపీజీబీ మరియు ఇతర బ్యాంకు బ్రాంచుల వారీగా ఈ మేళాలు జరగాలని ఆదేశించారు. రుణ మేళాకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్డీఏ వాట్సాప్ గ్రూపుల ద్వారా క్షేత్రస్థాయికి చేరవేయాలని, డీఆర్డీఏ సేవలు అందుబాటులో ఉన్న అన్ని గ్రామాల్లో ఈ మేళాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బ్యాంకింగ్ అనేది కేవలం వ్యాపారం మాత్రమే కాదని, అది ఒక సేవా రంగమని కలెక్టర్ గుర్తు చేశారు. లబ్ధిదారులు కోరిన విధంగా, నిబంధనలకు లోబడి సులభ పద్ధతిలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం సీఎస్ఆర్ నిధులను రాబట్టేలా బ్యాంకర్లు చొరవ చూపాలని తెలిపారు. జిల్లాలో నిర్జీవంగా ఉన్న ఖాతాలను పునరుద్ధరించాలని అన్నారు. గత కొంతకాలంగా వినియోగంలో లేని ఖాతాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని అటువంటి ప్రతి ఖాతాకు సంబంధించిన సమగ్ర వివరాలను వెంటనే గూగుల్ షీట్




నందు నమోదు చేయాలని ఎల్.డి.ఎంను ఆదేశించారు. ఈ ఖాతాలను పునరుద్ధరించేందుకు శాఖల వారీగా నియమితులైన నోడల్ అధికారుల సహాయంతో చర్యలు తీసుకోవాలని ఏ.టి.ఓకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మరియు రుణాల మంజూరు ప్రక్రియలో బ్యాంకర్లు మరింత ఉత్సాహంగా పాల్గొని, జిల్లా ఆర్థిక వృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగంతో బ్యాంకర్లు నిరంతరం సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. సరైన లబ్ధిదారులను గుర్తించి, వారికి సకాలం లో రుణాలు అందజేయడం ద్వారా వారిలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించాలని, తద్వారా జిల్లా ఆర్థికంగా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో ఆర్థిక క్రమశిక్షణ మరియు ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకర్లు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పేదవాడికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.సోమశేఖర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి, జిల్లా ఖజానా అధికారి బి.ప్రసాదరావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే, మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమాల పరిశీలన

**వ్యాదుల మూల కారణాలపై దృష్టి సారించాలి : డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు**

ప్రజాస్వామ్యం /సాలూరు/ మన్యం జిల్లా..ఫిబ్రవరి6: వ్యాదుల మూల కారణాలపై దృష్టి సారించి నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. దిగువమెండంగి గ్రామంలో శుక్రవారం ఆయన సందర్శించి అక్కడ ఫ్రైడే డ్రైడే ప్రక్రియ తీరు, మరియు మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమం నిర్వహణ పరిశీలించారు. గ్రామంలో ఒక మలేరియా కేసు నమోదు అయిన కారణంగా చేపట్టిన కార్యక్రమంలో బాగంగా జ్వరం సోకిన వ్యక్తి గృహ సందర్శన చేసి చికిత్సా వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. అతని ఆరోగ్య స్థితి పరిశీలించి మాట్లాడారు. చికిత్సానంతరం వరకు కూడా పూర్తి పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం,డ్రైడే నిర్వహణ తీరు పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైటు శిబిరంలో గ్రామస్తులకు నిర్వహించిన రక్త నమూనాలను పరిశీలించారు. గృహ సందర్శనలు చేసి స్థానికులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై తెలుసుకు



న్నారు. ప్రతీ ఇంటికీ అతికించన గ్రామానికి చెందిన ఆశా,ఏఎన్ఎమ్ వివరాలు తనిఖీ చేశారు. ఆరోగ్య పరంగా ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే తెలియజేయాలన్నారు. గ్రామంలో అంగన్వాడీ, పాఠశాలను సందర్శించి పరిశుభ్రతపై, పిల్లలు పరిజ్ఞానాన్ని గమనించారు. అనంతరం డి.ఎమ్ .హెచ్.ఓ మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా అందుకు గల కారకాలపై దృష్టి సారించి, సంబంధిత శాఖల సమన్వయంతో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ గారు ప్రవేశపెట్టిన మా ఊరికి మలేరియా వచ్చింది, ముస్తాబు కార్యక్రమాల అమలు తో ప్రజల్లో అవగాహన మరింతగా పెంపొందింది అని, వ్యాదుల నియంత్రణలో ఎంతగానో దోహద పడుతున్నదనీ తెలియజేస్తూ, ప్రజలకు మలేరియా,



ఇతర వ్యాదులపై అవగాహన కల్పించి అందరూ డ్రైడే పాటించాలరు. అనంతరం తోనాశీ పిహెచ్సీ సందర్శించి వైద్య పరీక్షలు,మందుల లభ్యత,ఆసుపత్రి ప్రసవాలపై పరిశీలించి అక్కడ గర్భిణీలతో మాట్లాడి ఎంసిపి కార్డులు పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణం,పరిశుభ్రతపై గమనించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిఎమ్ఓ వై. మణి, ప్రోగ్రాం అధికారులు డా. శివకుమార్, డా.కౌశిక్, డిఎల్.పిఓ నాగభూషణ, వైద్యాధికారి డా అజయ్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఈశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ రత్న కుమార్, వైద్య మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో గజపతినగరం నెంబర్ వన్

**- అధికారులను అభినందించిన - మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

ప్రజాస్వామ్యం/ గజపతినగరం జిల్లాలో భూ సమస్యలు అత్యధికంగా ఉన్నాయని, అందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన కారణమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని పిడిశీల గ్రామంలో శుక్రవారం పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, తప్పులు తడకలుగా ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు అన్నిటిని సరి చేయడమే కాకుండా వాటిపై ముద్రించిన జగన్మోహన్ రెడ్డిని ఫోటోని తొలగించి రాజముద్రలతో కూడిన పాసు పుస్తకాలు 201 మంది రైతులకు అందజేశారు. మిగిలిన 268 పుస్తకాలను మార్చి నెలలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. తాము అధికారంలోనికి వచ్చిన పిదప అధికారుల సహకారంతో




సమస్యలు పరిష్కరించి జిల్లాలో గజపతినగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు. అందుకు తాసిల్దార్ రత్నకుమార్ సహకారమే ప్రధాన కారణమని కొనియాడారు. అప్పులు కుప్పలుగా తమకు అప్పగించిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్నామని అన్నారు. ఈ సభలో పాల్గొన్న ఆర్డీవో రామ్మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షురాలు



గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి గోపాలరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ది. దేవుడు తదితరులంతా ప్రసంగించారు. అనంతరం రామన్నపేట ,భూదేవిపేట, ముచ్చర్ల ,వేమలి, పాత బగ్గం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి కొండపల్లి పంపిణీ చేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి



ప్రజాస్వామ్యం /సాలూరు/ మన్యం జిల్లా.. ఫిబ్రవరి6: విబి జి రామ్ జీ నీ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడి పాత పద్ధతుల్లోనే ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని సాలూరు మండల కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం మద్దతిస్తుందని తెలిపారు రాష్ట్రాలపై పూర్తి భారం వేసి ఉపాధి హామీ చట్టాన్ని కూలీలకు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఉపాధి హామీని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలని కూలీలకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు వ్యవసాయంలో పనులు తగ్గిపోవడం వలన కూలీలు తోరప్రాంతాలకు వలసలు పోతున్నారని తెలిపారు రోజు కూలి 600 రూపాయలు సంవత్సరానికి ?200 రోజుల పని ఇవ్వాలని తెలిపారు నూతనంగా తీసుకువచ్చిన విబి జి రామ్ జీ చట్టాన్ని రద్దుచేసి వెనక్కి తీసుకోవాలని కేటాయింపులు పెంచాలని రాష్ట్రాలపై భారం వేయొద్దని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు7 చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు చలంబార్కి సింహాచలశీ, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు అయోధ్య సొంబరికి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



ప్రజాస్వామ్యం /పార్వతీపురం, మన్యం జిల్లా..ఫిబ్రవరి 6 : ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సమస్యల పరిష్కార వేదికను ఏపీఓతో కలిసి ఆయన నిర్వహించి వినతులను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మారుమూల గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుంచి వినతులను స్వీకరించి, వాటిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం, రక్షిత తాగునీరు, మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ ఎ.మురళీధర్, వివిధ శాఖల అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ గారి ప్రేరణాత్మక మార్గదర్శనం

ప్రజాస్వామ్యం /పార్వతీపురం మన్యం జిల్లా.. ఫిబ్రవరి6:పదవ తరగతి విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఏర్పడే భయం, మానసిక ఒత్తిడి తగ్గించి ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ గారు డా. ఎన్. ప్రభాకర రెడ్డి, ఐఏఎస్ ఆద్వర్యం లో ఒక కీలక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేయడమైనది.రేపు మధ్యాహ్నం 3.00 గంటలకు జిల్లా లోని అందరు పదవ తరగతి విద్యార్థులతో గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారు డా. ఎన్. ప్రభాకర రెడ్డి, ఐఏఎస్ ఆన్‌లైన్ ద్వారా ముఖాముఖి సమావేశం మరియు మార్గనిర్దేశ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు విద్యార్థులకు ప్రోత్సాహకరమైన మాటలు, విలువైన మార్గదర్శనం అందించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రేరేపించనున్నారు. ఈ నేపథ్యంలో, జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పదవ తరగతి విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది. విద్యార్థులు తమ తమ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ×ఫీ (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్) ద్వారా ఈ ఆన్‌లైన్ కార్యక్రమంలో పాల్గొనవలెను.విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకరించవలసిందిగా అందరూ మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులకు కోరడమైనది. జిల్లా విద్యాశాఖాధికారి , తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై స్టాపర్ల ఏర్పాటు

**సర్కిల్ ఇన్స్పెక్టర్ - జి.ఏ. వి.రమణ**

**ఎస్.ఐ ---- యు.మహేష్**






ప్రజాస్వామ్యం /బొండపల్లి ,(గజపతినగరం) :మండలంలోని ఎన్ .హెచ్ - 26 జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా స్టాపర్లను ఏర్పాటు చేయడం జరిగిందని బొండపల్లి ఎస్.ఐ యు మహేష్ విలేకరులకు తెలియజేశారు. కొద్ది నెలలుగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎస్. ఐ యు మహేష్ అన్నారు .రోడ్డు ప్రమాదాల నివారణకై శుక్రవారం నాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి ఏ వి రమణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా జరిగే బిల్లలవలస జంక్షన్ , బోడసింగిపేట గ్రామ సమీపాన గల సురేష్ స్కూల్ వద్ద స్టాపర్లను, టైర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్.ఐ యు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరాస్యులుగా మారండి జిల్లా కలెక్టర్ - ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపు





ప్రజాస్వామ్యం /విజయనగరం:

అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, నిరక్షరాస్యులంతా అక్షరాస్యులగా మారాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమంలో విజయనగరం మండలం దుప్పాడ గ్రామంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని ఆయన గురువారం సాయంత్రం సందర్శించారు. అక్షరాలు దిద్దుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యాస సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. హాజరవుతున్న మహిళలు, బోధనా పద్ధతులు, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై వాలంటీర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్షా,10వేల 915 మందిని ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. వీరిలో గ్రామీణ ప్రాంతంలోని 60,715 మంది మహిళలను డిఆర్‌డిఏ ద్వారా, పట్టణ ప్రాంతంలోని 12,000 మంది మహిళలను మెప్మా ద్వారా, 38,200 మంది పురుష నిరక్షరాస్యులను డ్వామా ద్వారా అక్షరాస్యులను చేయాలన్న ప్రణాళికను అమలు చేయడం జరుగుతోందని చెప్పారు. లక్ష్యానికి అనుగుణంగా వీరందరికీ అభ్యసనా తరగతులను నిర్వహించడానికి అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని జిల్లా సమన్వయ కమిటీని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనా కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాస పాణి, ఉల్లాస్-అక్షరాంధ్ర నోడల్ అధికారి ఎ.వేణుగోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)
శనివారం, ఫిబ్రవరి 07 ,2026

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

**మంత్రులు - కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి**

**- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా డొంకాడ రామకృష్ణ**

ప్రజాస్వామ్యం /విజయనగరం: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర చిన్నసూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. గ్రంథాలయాలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా డొంకాడ రామకృష్ణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలోని గురజాడ కళాభారతిలో ఘనంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు శ్రీనివాస్, సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన గనులని, వాటి అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పుస్తకాలను చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవచ్చునని సూచించారు. పార్టీలో కష్టపడేవారికి పదవులు దక్కుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతీఒక్కరూ దీనిని దృష్టిలో ఉంచుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మంత్రి



సంధ్యారాణి మాట్లాడుతూ, అన్ని ధనాల్లో కంటే విద్యాధనం శాశ్వతమని పేర్కొన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో కూడా ఒక కేంద్ర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మంత్రిగా తమవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఎన్నో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని వినియోగించుకొని పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన రామకృష్ణ మాట్లాడుతూ, జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా నని అన్నారు. గ్రంథాలయాలను దేవాలయాలుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. మంచి పుస్తకాలను అందుబాటులోకి ఉంచేందుకు, మండల స్థాయిలో కూడా గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బేబీ



నాయన, తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రామకృష్ణను అభినందించారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతుగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు కె. మల్లేశ్వర్రావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి, ఏఎంసి ఛైర్మన్ కళావతి, కళింగవైశ్య అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వి.శివకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్లు రొంగలి పోతన్న, దత్తి లక్ష్మణరావు, బొద్దుల నర్సింగరావుతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌వర్మ తదితర కూటమి నాయకులు మాట్లాడుతూ రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి, పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి:

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డా. బి గంగారావు డిమాండ్**

ప్రజాస్వామ్యం భీమునిపట్నం రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల సంఖ్య ను పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో భీమిలి పాత బస్టాండ్ వద్ద ప్రయాణీకులకు కరపత్రాలు పంపిణీ చేశారుఈ కార్యక్రమానికి ముందు గంటస్తంభం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఎం 78 వ వార్డు కార్పొరేటర్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డా బి గంగారావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన స్త్రీ శక్తి పథకాన్ని స్వాగతిస్తున్నామని అదే సందర్భంలో బస్సుల సంఖ్య ను పెంచాల్సి ఉందని అన్నారుప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా బస్సులు లేనందున ప్రయాణీకులు అనేక అవస్తలు పడుతున్నారానివిద్యార్థులు, ఉద్యోగులు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ఫుట్ బోర్డ్ ప్రయాణం ప్రమాదమని తెలిసినా గత్యంతరం లేని పరిస్థితిల్లో ప్రయాణించాల్సి వస్తుందని ప్రయాణాలు చేసే వారి సంఖ్య అయితే పెరిగిందని రాత్రి 9 గంటలు దాటితే ఆర్టీసీ బస్సు సదుపాయం లేదనిఆర్టీసీ నిలిపివేసిన రూట్లలో బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బస్సు సదుపాయం లేని గ్రామాలకు, ప్రాంతాలకు బస్సు సదుపాయం కల్పించాలన్నారుఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్




అప్పల నాయుడు, పి సూర్య నారాయణ, డి బాబాజీ తదితరులు పాల్గొన్నారు

# తగరపువలస బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**


ప్రజాస్వామ్యం భీమునిపట్నం, తగరపువలస బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. బస్ కాంప్లెక్స్ కోసం కేటాయించిన 4 ఎకరాల భూమిని ఆర్టీసీ ఆర్.ఎం. అప్పలనాయుడితో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంప్లెక్స్ తో పాటు వాణిజ్య అవసరాల దృష్ట్యా మాల్ ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. 2016 లో శంకుస్థాపన చేసిన బస్ కాంప్లెక్స్ ఈ ప్రాంత ప్రజల కలగా అభివర్ణించారు. రవాణా వ్యవస్థలో వచ్చిన మార్పుల నేపథ్యంలో ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులకు ప్రాధాన్యమిస్తోందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో మరో 5 నెలల్లో పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభం కానున్నందున బస్ కాంప్లెక్స్ కు విపరీతమైన డిమాండ్ ఉంటుందని వెల్లడించారు. కాంప్లెక్స్ నిర్మాణ అంచనాలు, డిజైన్ లను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఈ స్థలంలో నిర్మించిన కబేళాలో ఎలాంటి కార్యకలాపాలు జరగని కారణంగా ఇతర అవసరాలకు వాడనున్నట్టు చెప్పారు. ఇదే స్థలంలో ఉన్న ఆలయం గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. భూగర్భ జలాలు ఉప్పునీటి మయంగా ఉన్నాయని, తాగు నీటి విషయంలో జీవీఎంసీ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారని వివరించారు. సమస్య పరిష్కారానికి ఒక నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. జోనల్ కమిషనర్ నాగేంద్ర, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్ గాడు



చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, జీరు సత్యం, భువనేశ్వరి, గొలగాని నరేంద్ర, గరికిన కింగ్, పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో శుక్రవారము సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు

మధురవాడ ప్రజాస్వామ్యం న్యూస్ ఫిబ్రవరి 6



ఆలయ ప్రాంగణంలో (300) మూడు వందల మంది భక్తులకు, పేదలకు అన్న ప్రసాదం (అన్నసంతర్పణ) వితరణ! మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శిశిర ఋతువు మాఘమాసం కృష్ణ పక్షం శుక్రవారం సందర్భంగా ఉదయం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు తదితరులు నిర్వహించి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, జివియంసి 7వ వార్డు దుర్గానగర్ వాస్తవ్యులు రామారావు, లక్ష్మి దంపతుల కుమారులు వంశీకృష్ణ, జ్యోత్స్న దంపతులు సహకారంతో ఈరోజు మధ్యాహ్నం అన్న ప్రసాదం (బోజనాలు) ఏర్పాటు చేశారు, సుమారు (300) మూడు వందల మంది పేదలు, భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు, అలాగే ఉదయం సాయి ప్రియ గార్డెన్ వాస్తవ్యులు ఆదిరెడ్డి వెంకటరమణ, శివ కుమారి దంపతుల సహకారంతో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ



కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పిళ్లా వెంకట రమణ, పోతిన పైడిరాజు, గూడేల రాజు, పిళ్లా సన్యాసిరావు, పిళ్లా రాజు , కేశనకుర్తి అప్పారావు,చంద్రంపాలెం గ్రామ పెద్దలు పీస రామారావు ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, వాండ్రాసి అప్పారావు, సుందర శ్రీను, పోతిన రాం బాబు,ఆలయసేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎం పి జి ఈశ్వరరావు గారు పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ మరియు అన్నదానం

(ప్రజాస్వామ్యం) విజయనగరం పట్టణంలో గుంటూరు వారి వీధి నందు బృందావనం అపార్ట్మెంట్స్ లో జిల్లా శిష్ట కరణం సంఘం అధ్యక్షులు శ్రీ ఎం పి జి ఈశ్వరరావు గారు పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు మరియు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సుధారాణి మెమోరియల్ ట్రస్ట్ ట్రెజరర్ శ్రీమతి శిరీష, మరియు శిష్ట కరణం సంఘం ఉపాధ్యక్షులు మధుసూధన రావు మరియు బృందావనం అపార్ట్మెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





# బీఆరెస్ గూటికి కొంచ శివరాజ్





శేరిలింగంపల్లి ప్రజాస్వామ్యం ఫిబ్రవరి 06: దశాబ్ద కాలంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మియాపూర్ మక్త మహబూబ్ పెట్ కు చెందిన కొంచ శివరాజ్ ముదిరాజ్ వారి అనుచరులతో సహా బీఆరెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కొంచ శివరాజ్ కు బీఆరెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు స్థానిక కార్యకర్తలు 300 మంది బీఆరెస్ తీర్థం పుచ్చుకోవడం స్థానికంగా సంచలనంగా మారింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు "ఖాన్ గ్రేస్" అరాచక పాలనలో విసుగెత్తి పోయారని ఎద్దేవా చేశారు. రానున్న జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడి, బీఆరెస్ పార్టీకి పట్టాం కడతారాని అన్నారు. ఈసందర్భంగా పార్టీ లో చేరిన కొంచ శివరాజ్ ముదిరాజ్ ను అభినందించారు. ఈసందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ, బీఆరెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండీ ప్రజా సేవకై కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక బీఆరెస్ మహిళా నాయకులు రోజా, కొంచె ప్రేమ్ కుమార్, శ్రీధర్ కిరణ్ నర్సింగ్ సురేష్ రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి నగరపాలెం పంచాయతీలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



ప్రజాస్వామ్యం భీమునిపట్నం,భీమిలి మండలం లోని టి.నగరపాలెం పంచాయతీ లోని ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్య లు పైనియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు వీటిలో ముఖ్యంగా గోస్తనీ నది పై వంతెన నిర్మాణం, పొలం మధ్య లో ఉన్న విద్యుత్ లైన్, ఇళ్ళ పైన హెచ్ టి లైన్, దివిస్ లో గ్రామస్తులకు ఉద్యోగాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గొల్లవీధి లో రిటైనింగ్ వాల్ తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం లో కోరారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షుడు సరగడ అప్పారావు, జెడ్పిటిసి గాడు వెంకటప్పడు, నాయకులు పోట్నూరు రాము, పోట్నూరు చిట్టిబాబు, తమ్మిన వెంకటరమణ పాత్రుడు, దువ్వి సురేష్, పూసర్ల రామారావు సన్యాసిరావు అప్పారావు పోతురాజు వెంకన్న రామకృష్ణ నాగరాజు పవన్ సాయి పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని ఎంపిడిఓ కు వినతి



ప్రజాస్వామ్యం భీమునిపట్నం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం 78 వ వార్డు కార్పొరేటర్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డా బి. గంగారావు ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపిడిఓ కే. రమేష్ నాయుడు కు వినతిపత్రం సమర్పించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వి బి జి ఆర్ ఎం జీ పథకంగా పేరు మార్చి నిధుల్లో భారీ కోత విధించి మొత్తం పథకాన్ని నీరు గార్చేందుకు కుట్ర చేసిందని పార్టీ నాయకులు ఆరోపించారు ఏడాదికి 125 రోజులు పని దినాలు కల్పిస్తామని చెప్పి, వంద రోజుల కు సరిపడా నిధులు కూడా బడ్జెట్ లో కేటాయింపులుచేయలేదని విమర్శించారుకూలీల అవసరాలకు తగ్గట్టుగా పనులు కల్పించేలా నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పల నాయుడు, పి.సూర్య నారాయణ, డి. బాబాజీ, ఎస్ సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పిఎన్ఎం హైస్కూల్ లో పరీక్ష పే చర్చలో మోడీ సందేశం వీక్షించిన విద్యార్థులు



ప్రజాస్వామ్యం భీమునిపట్నం, పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా స్థానిక పీఎన్ఎం హైస్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోడీ ఇచ్చిన సమాధానాలను విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సమయ నిర్వహణ ఎలా ఉండాలి, లక్ష్యసాధనకు ఎలా సిద్ధం కావాలి వంటి అంశాలపై ఇచ్చిన సూచనలు విద్యార్థులకు ఉపయోగకరంగా నిలిచాయి. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ జి.జి.ఎస్ నాగేశ్వరరావు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రతిరోజు ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించి కుటుంబానికి, పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలపై అవగాహన పెంచుకున్నారు.

## 3 వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



ప్రజాస్వామ్యం భీమునిపట్నం, జీవీఎంసీ 3 వ వార్డు పరిధిలో రూ.1.27 కోట్ల విలువైన అబ్బివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అలాగే రూ.42 లక్షలతో ఆధునికీకరించిన కృష్ణా నగర్ కమ్యూనిటీ హాల్ కు ప్రారంభోత్సవం చేశారు. నేరెళ్లవలస కాలనీ, ఎగువ పేట, గొల్లలపాలెం, అప్పికొండ వారి వీధి, కృష్ణ కాలనీ, నల్లి వీధి తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల తదితర పనులను చేపట్టనున్నారు. నియోజకవర్గంలోని ప్రతి జీవీఎంసీ వార్డులో రూ. 15 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నాగేంద్ర, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022